# కవితా!

సమకాలీన కవితల కాలనాళిక

16

జనవరి
ఫిబ్రవరి
మార్చి
2011



# కవితా! 16

సమకాలీన కవితల కాలనాళిక

నిర్వాహక సంపాదకులు: శ్రీశ్రీ విశ్వేశ్వరరావు

సంపాదక మిత్రులు

కొండెబోయిన ఆంజనేయకుమార్

చిత్తలూరి సత్యనారాయణ

అరసవల్లి కృష్ణ

✳

ఆలోచన : అలంకరణ వి.రా.గి.

మాట్లాడండి ! రాయండి !! కలవండి !!!

సాహితీమిత్రులు

విజయవాడ.



28-10-26/1, మసీదు వీధి, అరండల్‌పేట, విజయవాడ - 2

ఫోన్ : 0866 2433359 సెల్ : 94906 34849

kavita.viswam@gmail.com



ఫోటోలు:

వి.రవికుమార్, తెనాలి

98666 21678



కవిత్వ ప్రేమికులకు....

సాహిత్యాభిమానులూ, కవిత్వ ప్రేమికులూ

తమ సంఘీభావం తెలుపుతూ...

సంవత్సరం పొడవునా

**కవితా!** మీ తలుపు తట్టేందుకు

వంద రూపాయలు సాహితీమిత్రుల పేర

M.O., D.D పంపగలరు.




## సెలవు 2011...జోహార్లు కన్నాభిరాన్

కాకాని సాంబశివరావు

2010 తాను వెళుతూ వెళుతూ
2011 ను వాగ్దానం చేసింది
2011 తాను వెళుతూ వెళుతూ
న్యాయవాధి కన్నాభిరాన్ను...
........................................

కన్నాభిరాన్ తాను వెళుతూ వెళుతూ
ప్రజాహక్కుల స్పృహను వాగ్దానం చేసాడు
వాధి కన్నాభిరాన్ ఎదుట
ప్రభుత్వమే ప్రతివాది అయింది

ప్రజాస్వామ్య స్ఫూర్తే
కన్నాభిరాన్ ఆశయం
ప్రజాహక్కే కన్నాభిరాన్
ప్రజావాక్కే కన్నాభిరాన్
ప్రజాస్వామ్యం - రాజ్యాంగం
రెండు కన్నాభిరాన్ కళ్ళు
నిశిత చూపుల కన్నాభిరాన్‌కు
జోహార్లు...జోహార్లు...
....జోహార్లు...జోహార్లు...
వీడ్కోలు వీడ్కోలు 2010
కన్నీటి వీడ్కోలు కన్నాభిరాన్‌కు
జోహార్లు...జోహార్లు.... ■




# అపురూప "ఛాయా చిత్రాలు" - 5

శ్రీనివాసరెడ్డి
98480 74688

PHOTOINDIA



## 'చే' గువెరా

1960వ సం॥ము మార్చి 6వ తేది.

ఈ ప్రసిద్ధ ఫొటో ముందుగా ఆలోచించి, సన్నద్ధమై తీసింది కాదు,యాదృచ్ఛికంగా తీయబడింది. ఒకనాటి ఫ్యాషన్ ఫొటోగ్రాఫర్ ఆల్బర్టో కోర్డా నూతన అభిరుచితో విప్లవకారుల ప్రోర్ట్రెయిట్‌లను తీస్తూ 'రివల్యూషన్' అనే వార్తాపత్రిక కోసం పనిచేస్తున్నాడు.

అప్పుడాయన అనుకోకుండా ఆ శతాబ్దంలో అరుదైన మహా ప్రతిరూపం వంటి ఫొటో తీయగలిగాడు.

ఆయన తన కెమేరాతో ఒక చారిత్రక ప్రసంగం చేస్తున్న ఫిడెల్ కాస్ట్రోను ఫొటో తీయబోతున్నాడు. కాస్ట్రో పక్కన జీన్‌పాల్ సార్త్, సైమన్ డి. బవొర్ వున్నారు. కాని పోడియం వెనుక వున్న 'చే'ను కోర్డా గమనించలేదు. 'చే' హఠాత్తుగా బయటికి వచ్చి, మైళ్ళకొలది బారులు తీరిన ప్రజా సమూహంలో కలసిపోబోయాడు. అప్పుడు కోర్డా అడ్డంగా ఒక ఫొటోను, నిలువుగా ఒక ఫొటోను తన 90 యం.యం. లెన్సుగల కెమేరాతో తీశాడు.

అపుడు 'చే' ఒక్క క్షణం ఆగాడు. అపుడాయన చూసిన చూపు చిరస్మరణీయం. అది దృఢ నిశ్చయం, తీవ్రబాధల సమ్మేళనం.

అయినా సార్త్, బివొర్‌ల ఫొటోలు మాత్రమే ప్రచురించబడ్డాయి. 'చే' ఫొటోలను ఎవరూ పట్టించుకోలేదు. కోర్డా వాటిలో నిలువుగా వున్న ఫొటోను ఎంచుకొని దానిని పెద్దదిగా చేశాడు. దాంట్లో 'చే' భుజం పక్కగా ఒక తల కనిపిస్తుంది. ఆ కాలంలో దాన్ని సరిచేయటానికి కంప్యూటర్ పరిజ్ఞానం అందుబాటులో లేదు కదా! అయినా ఫొటోను కత్తిరించకుండా అలానే వదిలేశాడు.

అది బహుశా 'చే' యొక్క అత్యుత్తమ ఫొటోగా నిలిచింది. ఏడేళ్ల తరువాత ఆ ఫొటో ప్రపంచవ్యాప్తంగా ప్రచురించబడింది. కాని ఆ ఫొటో తీసిన ఆల్బర్టో కోర్డా పేరును మాత్రం ఎవరూ ఉటంకించలేదు.



## మహాభాష్యకారుడి వాచ....

గతాన్ని ప్రేమించకూడదు. తెలుసుకోవాలి.
చరిత్రను నిర్వికారంగా అధ్యయనం చేయాలి,
అందులో కలిసిపోవాలని తపించిపోతూ
దాన్ని వక్రీకరించటానికి ప్రయత్నించకూడదు.
మరీ ముఖ్యంగా......
చరిత్రను మరిచిపోరాదు.

* * *

'మంచిగతమున కొంచెమేనోయ్
మందగించక ముందుకడుగెయ్.....'

అని నిబ్బరంగా చెప్పాడు గురజాడ.

ఇంత చారిత్రక దృష్టి కలిగిన కవిగానీ, రచయితగానీ అంతకుముందు వేమన తప్ప మరొకడు లేడు. ఆ తరువాత వారిలో శ్రీశ్రీ తప్ప మరొకడు లేడు. ఈ ముగ్గురిలో మూడోవాడు శ్రీరంగం శ్రీనివాసరావు. వేమనమీదా, గురజాడమీదా వారి సమకాలికులు చేసిన దాడుల గురించి మనకు ఎలాంటి సాక్ష్యాధారాలూ లేవు.

శ్రీశ్రీ ఎంత గొప్పవాడో ఆయన సమకాలికులకంటే తరువాతి తరానికి చెందిన మనకు ఎక్కువ తెలుసు. మనకంటే ముందు తరాలవారికి ఎక్కువ తెలుస్తుంది. అలాంటి ప్రతిభ కలిగిన మహానుభావులందరి విషయంలోనూ ఇలాగే జరిగింది కాబట్టి ఈ మాట నేను రాశాను.

శ్రీశ్రీ కమ్యూనిజాన్ని కనిపెట్టలేదు.
ఆంధ్రదేశానికి ఆయన కమ్యూనిజాన్ని
పరిచయమూ చేయలేదు.

కమ్యూనిస్టు భావజాలం ఒక సువాసనవలె ప్రపంచమంతా పరివ్యాప్తం అవుతున్నప్పుడు శ్రీశ్రీ కూడా ఆ వాసనవల్ల ప్రభావితుడైనాడు. మిగిలిన లక్షలమందిలోనూ ఆయన ఒకానొకడు మాత్రమే అంతవరకూ.

అయితే, ఆ సుగంధం తెలుగువారి జీవితాలలో గుబాళించడానికి ప్రధాన కారకుడు మాత్రం ఆయనే. ఈ కారణం వల్లనే కమ్యూనిస్టు వ్యతిరేకులకు ఆయనమీద కక్ష, కార్పణ్యాలు ఏర్పడ్డాయి. కమ్యూనిజం మీద ప్రేమ శ్రీశ్రీమీద ప్రేమగానూ, కమ్యూనిజం మీద ద్వేషం శ్రీశ్రీమీద ద్వేషంగానూ మారిపోయాయి. అది ఒక వరమూ, ఒక శాపమూను. ఒక మహద్భాగ్యం కూడా. ఆయన చూస్తే ఒక మహాకవి. ఒక అగ్ని పర్వతం, ఒక లోకాంతర దివ్య సంగీతం. వేలెడంత పొడవులేని మరుగుజ్జు శత్రువులు ఆయన్ని ఏమి చేయగలరు? ఆయన మీద దుష్ప్రచారం చేసి కక్ష తీర్చుకోగలరు. అంత మాత్రమే చేయగలరు. ఆ ప్రయత్నమే చేశారు.

కె.యన్.వై. పతంజలి *29.5.2006*

*(దొంగదాడికథకు వ్రాసిన ముందుమాట నుండి)*

# శ్రీశ్రీపై నారాయణరావు ఏమంటున్నారు?

చందు సుబ్బారావు - 9441360083

"రెండు శ్రీల కవి" అనే శీర్షికతో 'కవితా-15' సంచికలో వెల్చేరు నారాయణరావు వ్యాసం చూశాను. ఆయన రాసాడంటే అంతా ఆసక్తిగా, అభిమానంతో చదువుతాం. తెలుగు సాహిత్యాన్ని ఎరిగినవాడు, తెలుగు పతాకాన్ని విశ్వవీధుల్లో ఎగరేసినవాడూ, భారతదేశంలో వున్న పూర్వార్థ జీవితంలో ఎన్నో మంచి పనులు చేసినవాడున్నూ కనుక. ఉత్తరార్థంలో అమెరికాలో స్థిరపడినా ప్రపంచ సాన్నిహిత్యాన్ని తరచి చూచినవాడూ, ఎంతోమందితో పరిచయం కల్గినవాడూ వెల్చేరు...! ప్రపంచ సాహిత్యాన్ని దాదాపుగా తెలుసుకున్నవాడూ, తెలుగు కవితా శాఖల స్వరూపాలను పూర్తిగా చదివినవాడూ అయిన వెల్చేరు శ్రీశ్రీ గురించి "ఇప్పుడు" ఏమంటాడో నన్న కుతూహలం న్యాయమైనదే గదా...! నిజానికి ఆయనవ్యాసం నిరుత్సాహపరిచింది. వ్యాసం ఏమీ తేల్చి చెప్పలేదేమా అని..! ఇంకా రాయబోతున్నానని అన్నారు కాని అందాకా వేచి వుండవలసిన అవసరం లేదు. ఆయన అంతరంగం విదితమైంది. నిర్ధారణలు యింకా రూపంకట్టి కొనతేలవలసి వున్నా..!

నలభైఏళ్ళ కమ్యూనిస్టు స్నేహాలూ, మరో నలభైఏళ్ళ అమెరికా వాసమూ కూడా ఆయనకు చెప్పే విషయాన్ని 'ఇతరులకు కష్టంకావచ్చు గాని స్పష్టంగానే అనటం' అలవాటు కాలేదు. సింపిల్‌గా ఆలోచనల సమూహానికి శాంపిల్‌గా నీళ్ళు నమలకుండా కుండబద్దలు కొట్టి చెప్పటం శ్రీశ్రీకి అలవాటు. చెప్పేది స్పష్టంగా కొద్ది భాషతో, దాచకుండా చెప్పేయటం అమెరికన్ల అలవాటు కూడా! ఇరువురికీ చెందకుండా యీ తడబాటు ఏమిటని? శ్రీశ్రీని అందరూ ఊహించినట్లు, మోహించినట్లు, భావించినట్లు అంత గొప్పవాడు కాదు. ఒక సమయానికి చెందిన భావుకత రెచ్చగొట్టే Topical కవి. మహా అయితే Typical కవి. కాలాతీతకాంతిరేఖలు ప్రసరించిన గొప్ప కవికాదు.. అన్నట్లుగా సాగింది వ్యాసం. కొన్ని వాక్యాలు పరికించండి!

ఎ. "శ్రీశ్రీ పద్యాలు మనుషుల్లో వున్న ఆవేశాన్ని, ఉద్రేకాన్ని ప్రకోపింపచేస్తాయి.. గరిమెళ్ళ.. నాజర్ పాటలు.. గద్దర్ పాట.. శ్రీశ్రీ 'మరోప్రపంచగీతం' అన్నీ ఒకే కోవలోనికి చెందినవి." కాదు.. కావు.. అవి ఒకే కోవలోనివి కావు. స్వాతంత్ర్య పోరాటగీతాలకు, గద్దర్ విప్లవగీతాలకూ లేని విస్తృతి, సాహిత్యలోతు, భావనా చమత్కృతి 'మరో ప్రపంచ' గీతానికుంది. ఒకే కోవ అనటం శ్రీశ్రీని క్రిందికి లాగటానికి వదిలిన మొదటి విసురు!

బి. "ఇవి పాడుతున్నపుడు వింటుంటే వ్యక్తిని సమూహంలో కలిపేస్తే ఉమ్మడిగా పైకి వచ్చే జాంతవశక్తిని పైకి తెస్తాయి.." తప్పు - విధ్వంసకర కార్యక్రమాల వేళ ఉద్భవించే "జాంతవశక్తి"ని యిక్కడ ప్రయోగించరాదు. "మహావేశ చైతన్యదీప్తి" అనవచ్చును. ప్రయోగదోషం!!

సి. "కాలం మారిపోయిన తర్వాత, సందర్భం చల్లబడిన తర్వాత ఈ రచనలకు ప్రచురింపబడినప్పటి చైతన్య ప్రేరకశక్తి వుంటుందా? అన్నది ప్రశ్న"... వుండదు. ఎందుకుంటుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=180